నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | డిసెంబర్ 22. 2024 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇండ్లను ఆన్‌లైన్‌ల్లోనే నమోదు

నవ తెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండల కేంద్రంలోని కోర్ర తండా గ్రామపంచాయతీలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జన హృదయ నేత జడ్చర్ల నియోజకవర్గ ఎంఎల్ఏ జనంపల్లి అనిరుద్ రెడ్డి పిలుపుతో శని వారం కొర్రతండాలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివరాల సేకరణ కార్యక్రమంలో విలేజ్ స్పెషల్ ఆఫీసర్ హరి సింగ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లను ఆన్‌లైన్లో నమోదు చేశారు. అనంతరం మధు వారు మాట్లాడుతూ పట్టణాల్లో ఇతర ప్రాంతాల్లో ఉన్న ఇల్లులేని గ్రామ ప్రజలు సకాలంలో వచ్చి మీ ఇంటి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు తార్యనాయక్,డిలర్ లింగ్యా నాయక్,శ్రీను, నరసింహ పాల్గొన్నారు.

నేడు ఆశా వర్కర్ల రాష్ట్ర జాతర రాక

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఆశా వర్కర్ల సమస్యలపై చేపట్టిన రాష్ట్ర ప్రచార జాత ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ యూనియన్ ఆశా రాష్ట్ర జాత రాష్ట్రంలోని 33 జిల్లాలు తిరుగుతూ పట్టణానికి ఉదయం 11 గంటలకు మున్సిపల్ టౌన్ హాల్ దగ్గరికి వస్తుందన్నారు. అక్కడ నుండి ర్యాలీ అనంతరం సభ ఉంటుందనారు. ఈ జాతకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ముఖ్య అతిథిగా హాజరైతున్నారని ,ఆశ ఆజాతాకు రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి నాయకత్వం వహిస్తున్నారని, ఆమెతోపాటు 12 మంది బృందంగా జాత వస్తుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలు తెలిపారు జిల్లాలోని ఆశ వర్కర్లంతా ఉదయం 11 గంటలకు టౌన్ హాల్ కు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చెరువులో మునిగి తల్లి ,ఇద్దరు పిల్లలు మృతి

- ప్రాణాలతో బయటపడ్డ మరో చిన్నారి

నవతెలంగాణ -నవాబ్ పేట



పెద్ద చెరువులో మునిగి తల్లి కొడుకు కూతురు సహా మృతి చెందిన సంఘటన నవాబ్‌పేట మండల పరిధిలోని పోమాల గ్రామంలో శనివారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. పోమాల గ్రామ సమీపంలో ఉన్న పెద్ద చెరువుకు పోమాల గ్రామానికి చెందిన మల్లేష్ ,అతని భార్య సరోజ(28).మహిళ కొడుకు ఇద్దరు కూతుళ్ళతో కలిసి బట్టలుతా కడానికి వెళ్లింది.బట్టలుతుకుతున్న సమయంలో ఇద్దరు పిల్లలు తల్లి ప్రమాదవ శాత్తు చెరువులో మునిగిపొయారు. అదే గ్రామానికి చెందిన యాదయ్య, మహేష్‌లు గమనించి తల్లి పిల్లలను కాపాడే ందుకు ప్రయత్నించారు. మరో పెద్ద కూతురు ప్రాణాలతో బయట పడిందన్నారు.ఈ సంఘటనపై ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జయం ఉంటేనే విజయం సాధిస్తాం

- పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి
- సినీ దర్శక నిర్మాత ప్రదీప్ కుమార్



నవతెలంగాణ మిడ్జిల్

విద్యార్థులలో సాధించాలని జయం ఉంటేనే విజయం సాధిస్తారని సినిమా దర్శక నిర్మాత ప్రదీప్ కుమార్, జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో మండలంలోని అయ్యవారిపల్లి, వస్పుల, బోయిన్పల్లి, మిడ్జిల్ ప్రభుత్వ , ప్రవేట్ పాఠశాలలో చదువుకుంటున్న 9 ,10 వ తరగతి విద్యార్థులకు విద్యా వైద్యం పైన చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులలో ప్రశ్న ఉండాలని ప్రశ్నిస్తేనే జవాబు వస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు చేయూత. స్వచ్ఛంద సంస్థ ఉచితంగానే విద్యపై అవగాహన కల్పిస్తుందని చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఇష్టపడి చదువుతూనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎంతోమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోనే ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని తెలిపారు. ఎంతోమంది కలలు కంటారని మనిషిలో ప్రతిభ లేనిది నీ కలలు కన్నా వ్యర్థమే అవుతుందని తెలిపారు. మనం చదువుకున్న పాఠశాలకు ఉన్నత శిఖరాలకు చేరుకొని మనమే ముఖ్య అతిథిగా పాఠశాలకు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. పదవ తరగతిలో పాఠశాల మొదటి స్థానం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేష్, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, మండల విద్యాధికారి సుధాకర్, మాజీ విద్యాధికారి, మంజుల దేవి, ఆయా పాఠశాల హెచ్ఎంలు వివిధ రాజకీయ నాయకులు రాజేష్, తిరుపతి, బొర్రా రవి, చేయూత సభ్యులు శివప్రసాద్, రాజేష్ కుమార్ మాదిగ, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాసులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ అందజేత



నవతెలంగాణ-బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గంలో బాలానగర్ మండలం కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ షాద్ నగర్ స్టార్స్ ఆధ్వర్యంలో బాలానగర్ మాజీ జడ్పిటిసి మంచి రేవుల సాయికృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 వేల మైక్ సెట్ ను బహుకరించారు.బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరిక మేరకు అడిగిన వెంటనే మైక్ సెట్ ను ఇవ్వడం జరిగిందని మంచి రేవుల సాయికృష్ణ అన్నారు.జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ప్రధానోపాధ్యాయులు వెంటనే మంచి రేవుల సాయికృష్ణని అడగడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు, పాఠశాలకు మైక్ సెట్ ను అందజేసినందుకు మంచి రేవుల సాయికృష్ణకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం బాలానగర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్.కె.వెంకట రెడ్డి.జి.నారాయణ.ఎమ్.రామచందర్,మంచి రేవుల అశోక్,మాజి సర్పంచ్ బి.పాండు గౌడ్.నర్యా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రిస్మస్ ప్రేమ విందు

- హాజరుకానున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

క్రిస్మస్ పండుగ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తరపున క్రైస్తవ సోదరులకు స్థానిక ఎంబీసీ చర్చి ఆవరణలో నేడు(ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు ఎ.ట్రైటస్ రాజేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎంబీసీ చర్చి ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వమానవాళికి తన ప్రేమను, శాంతి, సందేశాన్ని అనుగ్రహించారని అన్నారు. క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానాలు అని అన్నారు. నేడు జరిగే క్రిస్మస్ విందులో స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ విందులో ఎంబీసీ చర్చి చైర్మన్, పాస్టర్ రేవరెండ్ ఎస్. వరప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు. ఈ ప్రేమ విందులో అన్ని క్రైస్తవ సంఘాలు, క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి శామ్యూల్, ఎంబీసీ చర్చి కార్యదర్శి జే ఐ డేవిడ్, కోశాధికారి స్టీఫెన్, కెఎస్ ఎమ్మాన్యుల్ రాజ్. క్రాంతి, సుజయ్ కుమార్, ప్రేమ్ రాజ్, ఎంపీ ప్రవీణ్, ఎస్ఈ. సామ్యూల్, మోహన్, దాసరి సుందర్ తదితరులు పాల్గొన్నారు.



పారిన మద్యం..?

- టార్గెట్లు పూర్తి చేయడానికి అధికారుల కష్టాలు
- ఉమ్మడి జిల్లాలో 230 వైన్ షాపుల ద్వారా అమ్మకాలు
- ప్రధాన ఆదాయ వనరుగా మద్యం అమ్మకాలు
- 2024 పూర్తి చేసిన టార్గెట్లు

జిల్లాలో మద్యం అమ్మకాలు ఈఏడాది ఆశాజనకంగానే ఉన్నాయి.అయితే గత ఏడాది ఎన్నికల సంభరాలు ఉన్నా..పెద్దగా అమ్మకాలు ఏమీ పెరగలేదు. అయితే నిబంధనల మేరకు మద్యం అమ్మకాలు చేయాలని అధికారులు చెబుతున్నా...లక్ష్యం చేరుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. 2024 సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కథనం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 230 మద్యం షాపులున్నాయి.36 రెస్టారెంట్లు ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో 90, నాగర్‌కర్నూల్‌లో 67,గద్వాలలో36, వనపర్తిలో 37 మద్యషాపులున్నాయి.2023 నవంబర్‌లో 151 కోట్ల అమ్మకాలు జరిగాయి. 2024 నవంబరులో 154 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో నవంబరు నెలలో 2023లో 49కోట్ల47 లక్షలు 2024లో 48 కోట్ల98 లక్షలు,మహబూబ్‌నగర్ జిల్లాలో 2023లో 72 కోట్ల93 లక్షలు, 2024లో 88 కోట్ల 24 లక్షలు,గద్వాలలో 2023లో 33కోట్లు, 2024లో 95 కోట్లు,వనపర్తిలో 32 కోట్ల 12లక్షలు, 2023లో 33 కోట్ల 43 లక్షలు అమ్మకాలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలో 187 కోట్ల 55 లక్షలు 2023లో 205 కోట్ల 79 లక్షలు 2024లో అమ్మకాలు జరిగాయి.ఎప్రిల్ 2023 నుండి నవంబరు 23 వరకు 1738 కోట్ల అమ్మకాలు జరిగాయి.ఎప్రిల్ నుంచి నవంబరు వరకు 1804 కోట్ల మద్యం ద్వారా ఆదాయం వచ్చింది. 2023లో 2642 కోట్ల ఆదాయం రాగా 2024 నవంబరు వరకు 2754 కోట్ల ఆదాయం వచ్చింది.



నాగర్‌కర్నూల్ సర్కిల్ పరిధిలో నవంబరు వరకు 134 కేసులు నమోదు కాగా 52 మంది అరెస్టు అయ్యారు. 5240 కేజీల నల్లబెల్లం పట్టుకున్నారు. లక్షా 25వేలను బైండోవర్ చేశారు.

టార్గెట్ల పేరుతో..

జిల్లాలో మద్యం అమ్మకాల విషయంలో అధికారులు తమకిచ్చిన టార్గెట్లను పూర్తి చేస్తున్నారు. ఖచ్చితంగా ఇంత అమ్మాలనే నిబంధనలను అమలు చేయడానికి పరోక్షంగా బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలోస్తున్నాయి. 2వేల జనాభా కల్గిన గ్రామంలో సైతం 20 బెల్టు షాపులు నడుస్తున్నాయి. బెల్టు షాపులు నడుస్తున్నాయని పిర్యాదులు వచ్చినా నామమాత్రంగా తనిఖీ చేసి వదలి పెడుతున్నారు. కేసులు చేసి రాజీ చేస్తున్నారు. వైన్ షాపులు అర్ధ రాత్రి వరకు నడుస్తున్నాయి. ముఖ్యంగా వైన్‌షాపుల దగ్గర అధికారికంగా సిట్టింగ్ ఏర్పాటు చేయకపోవడం వల్ల ఆరుబయట తాగడం పరిపాటిగా మారింది. రోడ్డుపై తాగడం వల్ల ప్రజలకు అసౌకర్యంగా మారింది. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో మద్యం ఏరులై పారిందనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ఏరులై పారుతున్న విచ్చలవిడి మద్యం అమ్మకాలను నియంత్రించాలని మహిళా సంఘాలు కోరుతున్నారు.

మద్యం అమ్మకాలను నియంత్రించండి

తెలంగాణలో టార్గెట్ల పేర విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. నిబందనలు తుంగలో తొక్కుతున్నారు.బహిరంగ ప్రదేశాలు, దేవాలయాలు, గుడుల దగ్గర మద్యం తాగడం వల్ల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, భక్తులు అసౌకర్యాలకు గురౌతున్నారు. విచ్చలవిడి మద్యం అమ్మకాలను అరికట్టాలి.

కందికొండ గీత ,ఐద్వా జిల్లా రాష్ట్ర నాయకులు

గణితం నాగరికతకు అద్దం లాంటిది



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గణిత శాస్త్రం మన నాగరికతకు అర్థం లాంటిదని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాలలోని గణిత అధ్యాపకులను శాలువతో మెమెంటోతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గణితం నాగరికతకు అద్దం లాంటిదని భారతదేశం యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు అమ్మ వంటిదని అందుకే గణితాన్ని సైన్సులకు మహారాణిగా పిలుస్తారని, గణితం లేకుండా ఈ సమాజం ఒక్క అడుగైన ముందుకు వేయలేదని, అన్ని సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి, శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు ఉపకరిస్తూ ముందుకు వెళ్లడానికి గణితం ఎంతో తోడ్పాటు అందిస్తుందని , శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తిని ఆధునిక భారతీయ విద్యార్థులు పరిశోధకులు పుణికిపుచ్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు సతీష్ రెడ్డి మరియు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా శ్రీనివాసన్ రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావ్ ఆధ్వర్యంలో శ్రీనివాసన్ రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున విద్యార్థులు గణితనికి సంభందించిన సూత్రలను,గణిత పరికారాలని ప్రదర్శించారు. .అలాగే పాఠశాల గణిత ఉపాధ్యాయులు హనుమప్ప, ఎల్లయ్య ,వెంకటేశ్వర శెట్టి మాట్లాడుతూ రామానుజన్ జీవితం మరియు గణిత రంగంలో సాధించిన విజయాలను పురస్కరించుకుని 2012లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ డిసెంబర్ 22ని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించడంతో ఈ దినోత్సవ వేడుకలు ప్రారంభమ య్యాయని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు హనుమప్ప,సంజీవ్ రెడ్డి, సరళ, పద్మావతి, దివాకర్,శ్రీనివాస్,శ్యామ్ సుందర్,ఎల్లయ్య, రమాదేవి,వెంకటేశ్వర శెట్టి,మోజోస్, సరోజ,సతీష్ రాథోడ్ విద్యార్థులు పాల్గొన్నారు.



నిరు పేద విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే

నవతెలంగాణ నవాబ్ పేట



నిరు పేద విద్యార్థులకు ఎమ్మెల్యే ఏ అనిరుద్ రెడ్డి అండగా నిలిచారని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో భాగంగా మండల పరిధిలోని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బాటా కంపెనీ బూట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.నిరుపేద కుటుంబాల విద్యార్థులను గుర్తించి, జడ్చర్ల లిశాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి సొంత నిధులతో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిరుపేదల కుటుంబాల కళ్ళలో నీళ్ళు ఆనందాన్ని కలగజేస్తున్నాయని కొనియాడారు.ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి వాగ్దానాలు ఎప్పుడు చేయలే.ప్రజల బాధలను, నిరుపేద కుటుంబాల విద్యార్థులకు కావల్సింది ఏమిటో అతనే స్వయంగా నిర్ధారణ చేసి బూట్ల పంపిణీ చేశారన్నారు.వచ్చే ఎడాది నుండి జనంపల్లి బ్రదర్స్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిల్స్ కూడా అందజేస్తామని దుష్యంత్ రెడ్డి జనంపల్లి అన్నారు.అలాగే ఇదివరకు పేద విద్యార్థినీ, విద్యార్థులకు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని గురుకులం హాస్టల్లో దుప్పట్లను అందించిన విషయం తెలిసినదే అని అన్నారు. పై చదువులు అభ్యసించడానికి కుటుంబ స్థోమతలేని విద్యార్థులు జడ్చర్ల క్యాంపు ఆఫీసులో ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి తెలిసిన వెంటనే స్పందించి ఆ విద్యార్థులకు లక్షల్లో ఆర్థిక సహాయం చేసిన విషయాలు మనకు తెలిసినదే అని గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమానికి పేద ప్రజలకు బాగా ఆకట్టుకుంటున్నాయని తెలిపారు.ఇలాంటి ప్రజల బాధలను అర్థం చేసుకొని, వారికి అవసరమైనది ఏమిటో తనే స్వయంగా నిర్ణయించి, సమస్యను పరిష్కరి ంచే ఎమ్మెల్యేగా అనిరుద్ రెడ్డి జనంపల్లి చాటుకు న్నారని చెప్పారు. కొందరు ఎమ్మెల్యేలు వారి ఆస్తులను కాపాడుకోవడానికి, వ్యాపారాలు చేసుకోవడానికి ఎమ్మెల్యేగా నిలబడతారు.కానీ జడ్చర్ల ఎమ్మెల్యే ప్రజ సమస్యల పరిష్కారానికై నిలబడ్డారని రుజువు చేసుకున్నారు.జడ్చర్ల నియోజకవర్గం ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధిని ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జనంపల్లి చేసి చూపుతారనే విశ్వాసం, నమ్మకం ప్రజలకు ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హర లింగం,వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ రఘువీరా శర్మ, వెంకటేష్ గౌడ్, గోపాల్ యాదవ్ అమరేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలకంఠం ఎల్ హెచ్ పీ ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్, జాను నాయక్, ఖాజ, రవిందర్ రెడ్డి, రమేష్ గౌడ్ కోట్ల రాజేష్ కొల్లి నర్సింహులు, చిర్పసత్యం బంక వెంకటయ్య, రాజశేఖర్,బంకఆంజనేయులు, ఉమర్, నర్సింహులు,ఆశన్న, గోవింద్ నాయక్,వినోద్ నాయక్,శంకర్ నాయక్, రామకృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

మూగజీవాల గోస

- 37 గ్రామపంచాయతీలకు ముగ్గురే వి సిబ్బంది.
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు.
- ఇబ్బందుల్లో రైతన్నలు

గత ప్రభుత్వం రైతుల కోసం గొర్రెలను పంపించి చేయగా వైద్యమాందక అనేక మూగజీవాలు మృత్యువాత పడుతున్నట్లు రైతులు తెలిపారు. పశుసంపద పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పశువులు గొర్రెలు, మేకలు కోళ్లను పెంచాలని ఆదేశాలిచ్చింది.కానీ సరిపోను సిబ్బంది లేకసరఫరా చేస్తున్నప్పటికీ వైద్య సిబ్బంది లేకఅనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. రైతులు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ వైద్యం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు గత 15 రోజుల నుండి గాలికుంటు వ్యాధి వచ్చి మూగజీవులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నయి.



రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం.వైద్యశాలలు పెంచి సిబ్బందిని పెంచాలని రైతులు కోరుతున్నారు. మండలంలో కేంద్రంలో పశు వైద్యశాల ఉన్నది.

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలకు గాను ముగ్గుర వైద్య సిబ్బంది ఉన్నారు.ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు బాలానగర్. ఉడిత్యాల. పెద్ద రేవెల్లి. మూడు వైద్యశాలలకు గాను ముగ్గురే సిబ్బంది ఉండేటట్టు

సిబ్బంది సరిపడ లేరు

ఉడిత్యాల పెద్దరేవెల్లి సబ్ సెంటర్లు రెండు ఉన్నాయి. ఇద్దరు కాంపౌండర్లు ఇద్దరు కాంట్రాక్టు ఉద్యోగులు మూగజీవాలకు వైద్యం అందించలేక పోతున్నాం.

పశు వైద్యాధికారి రఘురాం

పశువైద్యశాలలు పెంచాలి

బాలానగర్ మండలంలో 37గ్రామ పంచాయతీల గాను ముగ్గురే సిబ్బంది ఉండటం మూగ జీవాలకు వైద్య సేవలు అందించలేక పోయారు. మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ప్రతి నాయక్ అన్నారు. ఇప్పటికైనా అలానే కోరారు.

మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు తిరుపతి నాయక్.



అయ్యప్ప టీ స్టాల్ ప్రారంభం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మల్లిక ఆస్పత్రి ఏదురుగా యూత్ ఐకాన్ నరేష్ ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప టీ స్టాల్ పెట్టుకున్నారు.ఈ అయ్యప్ప బెల్లం టీ షాప్‌ను ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ వైస్ చైర్మన్ గణేష్ ,కౌన్సిలర్ కృష్ణమోహన్ ప్రారంబించారు.కార్యక్రమంలో క్రాంతి, మన్సూర్, అలీ, వీరేష్ రమేష్ ,విజయ్,తిరుపతి,బాలు,యాదయ్య,జశ్వంత్,ఆటోయూనియన్ రాములు ,గోపాల్, నహీర్,గిరి,రాజేందర్ తదితరులు ఉన్నారు.

గుత్తే దారులకు అండగా ఉంటాం:పుర చైర్మన్



నవతెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేస్తున్న గుత్తేదారులకు సకాలంలో నిధులు విడుదల చేసి అండగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ హాలులో గుత్తేదారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పైన ఆయన సమీక్ష నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి సహకా రంతోబికాంట్రాక్టర్లకు ఎటువంటి నష్టం జరగకుండా అండగా ఉంటానని, వార్డుల్లో టెండర్ పూర్తయిన పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.బిగత పాలకుల కంటే భేష్ గా ప్రజా పాలనలో అధికారంలో నుంచి గత కౌన్సిల్ సమావేశం వరకు చేసిన పనులకు డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. 11నెలల్లో కాంట్రాక్టర్లు మొత్తం మున్సిపల్ 39కోట్ల 76లక్షల 78వేళ పనులు జరిగాయన్నారు. ఈ సమావేశంలో గుత్తేదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 52 వ పుట్టిన రోజు సందర్భంగా శనివారం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు శామ్యూల్ మాట్లాడుతూ వైస్సార్ కాంగ్రెస్ నాయ కులు కర్ని గంగాధర్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ అందుల పాఠశాలలో పండ్లు, బ్రేడ్లు, స్విట్స్ పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథ కాలను అమలు చేసి జనరంజక పాలన అందించారని కొని యాడారు. కార్యక్ర మంలో బీస శశిధర్,ఎల్లప్ప,మైబు,కార్తీక్‌రెడ్డిపాఠశాల ప్రిన్సిపాల్ రాములు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ లబ్దిదారుల ఆన్‌లైన్ విధానం

నవతెలంగాణ- నవాబ్ పేట



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండల పరిధిలోని కామారం పోమాల తిమ్మయ్యపల్లి గ్రామాలల్లో లబ్దిదారుల స్థలాలను శని వారం ఎంపీడీవో జయరాం నాయక్ ఇంది రమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం చేసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.దీంతో పాటు పోమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు.మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాల కళాశాల విద్యార్థునులతో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్య నాయక్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనుగు తెలుగు దినపత్రిక
2
వనపర్తి
ఆదివారం | డిసెంబర్ 22, 2024 | www.navatelangana.com

సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ- పెబ్బేరు

సమతుల్య ఆహారంతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పెబ్బేరు పట్టణంలోని చెంచువాడ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌గౌడ్, ఎంఈవో ఎస్.జయరాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఏ.విష్ణువర్ధన్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు సమతుల్య ఆహారాన్ని అందించాలని, ప్రతినిత్యం విద్యార్థులు పౌష్టికాహారాన్ని భుజించాలని ఆహారం వండేటప్పుడు కానీ వడ్డించేటప్పుడు గానీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ పార్వతి శివసాయి, ప్రధానోపాధ్యాయుడు డి.చిన్నరాములు, కౌన్సిలర్ ఎలస్వామి, నాయకులు తోకల సత్యనారాయణ, ఉపాధ్యాయులు మాధురి, అంగన్వాడీ టీచర్ రాధమ్మ, ఆయా రాధ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఘన సన్మానం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సమీనా బేగం రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్ భాగ్యవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని సమీనాను అధ్యాపకులు, విద్యార్థులు అభినందించి ప్రోత్సాహక బహుమతి అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ విశ్వేశ్వర్, ఫిజికల్ డైరెక్టర్ రాఘవేందర్ రావు, అధ్యాపకులు సునీల్, శ్వేత, పావని, చైతన్య రాణి, లలితమ్మ ,వీణ , రాఘవేంద్ర, బాలకృష్ణ, బుచ్చయ్య, రామన్ గౌడు, సతీష్ కుమార్, విమల, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

గణపసముద్రం భూనిర్వాసితులను ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకుడు జబ్బార్



గణపసముద్రం రిజర్వాయర్ పనులను పరిశీలిస్తున్న నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

గణపసముద్రం భూ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రతి ఎకరాకు రూ.30 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి.జబ్బార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖిల్లా గణపురంలోని గణప సముద్రాన్ని శనివారం రైతు సంఘం జిల్లా బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ ఘనప సముద్రం జలాశయాన్ని రూ. 47.73 కోట్లతో నిర్మిస్తున్నారు. 360 మంది రైతులకు 420 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయన్నారు. రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా పాత అలుగు కంటే ఒక మీటర్ ఎత్తు పెంచడం వల్ల కిల్ల ఘనపూర్ గ్రామం ముప్పునకు గురై ఇండ్లల్లోకి నీరు ఊట ఊరే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. అలుగు పెంచకుండా పాత పద్ధతిలోనే ఉండాలని వారు డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం బహిరంగ మార్కెటు అనుగుణంగా ఎకరాకు రూ.30 లక్షలు పైగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిర్మిస్తున్న జలాశయం పనులు నాణ్యతగా చేపట్టడం లేదని, అధికారులు పరిశీలన చేసి పనులు నాణ్యత గా చేపట్టేలా చూడాలన్నారు. నాణ్యతగా పనులు చేపట్టకపోతే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఎకరాకు రూ.30 లక్షలు ఇవ్వాలని లేదా భూమికి భూమి అయిన చూపాలని డిమాండ్ చేశారు. భూమిపై ఆధారపడుతున్న వృత్తిదారులు, వ్యవసాయ కూలీలకు కూడా 2013 భూ సేకరణ చట్టం ద్వారా పరిహారం ఇవ్వాలన్నారు. ఘనప సముద్రం భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేయకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



ఎంపీఓకు వినతి పత్రం ఇస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-మదనాపురం

గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మదనాపురం మండల పరిషత్ కార్యాలయంలో జీపీ కార్మికులతో కలిసి ఎంపీఓ ఉసేనప్పకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేస్తూ కేటగిరిల వారీగా వేతనాలు పెంచి, కారోబార్, బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి, తక్షణమే గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘాల జేఏసీతో వారి సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలన్నారు. ఈ నెల 27, 28 తేదీల్లో వనపర్తి జిల్లా కేంద్రంలో టోకెన్ సమ్మె జరగనుందని, జీపీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు మధు, రాములు, జాంగీర్, రవి, శ్రీనివాసులు, ఖాదర్, చంద్రయ్య, తిరుపతయ్య చెన్నయ్య, లక్ష్మీ, చిన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పిరమిడ్ సభ్యులు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఆత్మసాయి పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోవ్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.వి.రామన్ హై స్కూల్, శ్రీవాణి హై స్కూల్, ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్, విశ్వభారతి హై స్కూల్ విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల్ పిరమిడ్ మాస్టర్ అపర్ణ హాజరై విద్యార్థులకు ధ్యానంవల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రామన్ పాఠశాల చైర్మెన్ డా. మోగిలి శ్రీధర్ గౌడ్, ఆత్మసాయి పిరమిడ్ ధ్యాన మందిర సభ్యులు మీసేవ పల్లవి, సూరంపల్లి లావణ్య ప్రమీల, గంగోత్రి, లక్ష్మీ , రాజు, టైలర్ గోపాల్ , నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి భర్తకు నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

శ్రీరంగాపురం మండల పరిధిలోని జానంపేట గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన ఈరపాగ బాలకృష్ణమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఈ విషయం మండల నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా బాధిత కుటుంబానికి సానుభూతి ప్రకటించి ఆర్థిక సాయం అందజేయాలని కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకు లు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జానంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు వెళ్టూరి విజయ్‌కుమార్‌రెడ్డి, సింగిల్విండో డైరెక్టర్ నరసింహ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట నాయకులు పెద్ద మాసన్న, డీలర్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో, అమిత్‌షా దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-ఆత్మకూర్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా మాటలను నిరసిస్తూ శనివారం అమరచింత మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎంమండల కార్యదర్శి గోపి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, రైతు సంఘం జిల్లా కోశాధికారి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ అనేది ఒక ఫ్యాషన్ అయిందంటూ అవహేళన చేసి మాట్లాడడం అంబేద్కర్ పట్ల బీజేపీకి ఉన్న వ్యతిరేకత ఆరూపంలో అర్థమైందని విమర్శించారు. వెంటనే హోంమంత్రి పదవితో పాటూ ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ఎప్పటి నుండో బీజేపీ వ్యతిరేకత కనబరుస్తూనే ఉన్నదన్నారు. మతోన్మాద బీజేపీ అసలు రంగు ఇప్పుడు బయట పడిందన్నారు. దేశంలో న్యాయం పరిరక్షించాల్సిన హోంమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వెంటనే ఆయన ను క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు హోం మంత్రి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్నిమార్చి మనువాదాన్ని దేశ ప్రజలపై రుద్దలానే అంబేద్కర్, రాజ్యాంగం పట్ల విషపూరితంగా ప్రవర్తిస్తున్నదని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో. అరు ణ్, బుచ్చన్న, కాకి శ్రీను, తిరుపతి, ప్రకాష్, రవి,షేము రత్తి, మహిమద్, అంజి తదితరులు పాలొన్నారు.



అమరచింతలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు



ఆత్మకూరు మండలం కత్తిపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న దళిత సంఘం నాయకులు

దళిత సంఘాల నిరసన

పార్లమెంట్‌లో హోంశాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలను ఖండిస్తూ అత్మకూరు మండల పరిధిలోని కత్తిపల్లి గ్రామంలో శనివారం దళిత సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రం నుంచి నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుర్మన్న ,శాంతన్న నరేష్ కుమార్ రమేష్, భార్గవ, విష్ణు, భరత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

- శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి
- గణిత ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సన్మానం

నవతెలంగాణ-పెబ్బేర్

పెబ్బేర్ మోడల్ స్కూల్‌లో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతిని పరస్కరించుకొని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ గణిత అధ్యాపకులు చిన్నయ్య, డాక్టర్ బుచ్చయ్య, రవి కుమార్‌తో కలిసి మ్యాథ్స్ ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థులకు లాజికల్ టెస్ట్, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రాచీన భారతీయ గణిత శాస్త్రజ్ఞులు బ్రహ్మగుప్తుడు ఆర్యభట్ట, వరాహమిహిరుడు, భాస్కరాచార్యుడు తదితర వారి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెట్కస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్, విజయలక్ష్మి, మంగమ్మ, అబ్దుల్ మోసిన్, మంగమ్మ, ఫకీరయ్య, రమేశ్, డాక్టర్ నాగరాజు, గంగాధర్, సుమిత్ర, నాగమణి, ఖదీర్, హేమలత, అంజనీదేవి, హఫీజ్, సాహిత్య, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో గణిత అవధానం

శ్రీనివాస రామాను జన్ జయంతిని పురస్క రించుకొని పెబ్బేరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా హార్ట్ఫుల్నెస్ ట్రైనర్స్ ఆధ్వ ర్యంలో రిలాక్సేషన్ ప్రక్రియ గణిత అవధాన ప్రక్రియలో భాగంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ అనంతప్ప కళ్లకు గంతలు కట్టుకొని గణిత అవధానం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 సంఖ్యల పేర్లు కళ్లకు గంతలు కట్టుకొని వివరాంచారు. మాయా కూడిక, మాయా చదరం, తేదీ, వారం మొదలగు ప్రక్రియలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఏవీ.రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేర్‌లో గణిత ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలో శనివారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో నిర్వహించిన గణిత దినోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తయారు చేసిన గణిత బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి తాసీల్దార్ షేక్ చాంద్ పాషా మండల విద్యాధికారి బాలరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి తదితరులు హాజరై ప్రదర్శనను తిలకించి పాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సి.బాలస్వామి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో ఘనత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు గణిత అధ్యాపకుడు సతీష్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యవర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు విశ్వేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో గణిత బోధనోపకరణాల ప్రదర్శన



పెబ్బేరులో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండ

- జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ముకుంద నాయుడు



బీమా చెక్కు అందజేస్తున్న జనసేన పార్టీ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ముకుంద నాయుడు అన్నారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన పార్టీ కార్యకర్త పెబ్బేర్ మండలం చెలిమిళ్ళకు చెందిన కె.పవన్ కుమార్ కుటుంబ సభ్యులను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారం రాజలింగం పరామర్శించి ముకుంద నాయుడు ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జన సైనికుడి కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ అండగా ఉంటారన్నారు. జన సైనికులందరూ పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలని ఎదైనా అనుకోని ఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు పార్టీ అందిస్తున్న బీమా సొమ్ము చేయూత నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, రాష్ట్ర వీర మహిళ విభాగం చైర్‌పర్సన్ మండపాక కావ్య, నిహారిక నాయుడు, శిరిష, లిఖిత, వనపర్తి జిల్లా నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అండ



బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ- మదనాపురం

బాధితులకు ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అండగా ఉంటారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అక్కల మహదేవన్ గౌడ్ అన్నారు. మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన గొల్ల ఊశన్న అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి విషయం తెలపడంతో వెంటనే స్పందించిన ఆయన రూ. 2.50లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. దీంతో శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యుడు వెంకటేశ్ యాదవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనొద్దీన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతకుంట శేఖర్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీర్, నాయకులు చక్రవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, నాగరాజు యాదవ్, కాశిం, లక్ష్మయ్య, మహేందర్, పురేందర్, లక్ష్మి కాంతరెడ్డి, అనంత రాములు, మహేందర్, నాగరాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కేరళ సంఘీభావ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- ప్రజాసంఘాల నాయకుల పిలుపు

నవతెలంగాణ -వనపర్తి

కేరళ సంఘీభావ జిల్లా సదస్సును జిల్లాలోని కార్మికులు కర్షకులు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని జయ ప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు శని వారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సిఐటియు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేరళ ప్రజల హక్కులకు అండగా నిలబడదాం.. వామపక్ష ప్రత్యామ్నాయ విధానాలను బలపరుద్దామని కేరళ సంఘీభావ జిల్లా సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అధ్యక్షతన వహిస్తారని, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఏం. రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు, జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. సిఐటియు,ఏఐకేఎస్,తెలంగాణ రైతు సంఘం, ఏఐఏడబ్ల్యూయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యంగా దేశవ్యాప్తంగా 2024 డిసెంబర్ 11 నుండి 22 వరకు కేరళ సంఘీభావ దినం పాటించాలని అఖిలభారత కమిటీలు పిలుపునిచ్చాయని గుర్తు చేశారు. అనేక రంగాల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా కేరళ ముందున్నదని, విద్యా, వైద్యరంగంలో దేశంలోనే మెరుగైన ఫలితాలు సాధించిందని తెలిపారు. నూటికి నూరు శాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రం దేశంలోనే కేరళ ఒకటే అన్నారు. వైద్య రంగంలో ప్రతి గ్రామంలో హాస్పిటల్ ఉన్నదని , విద్యా, వైద్యము ఉచితంగా ప్రజలకు అందిస్తుందని తెలిపారు. కేరళ ప్రభుత్వం తక్కువ నిధులతో ఉన్న పరిమితుల్లో రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదని కానీ కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆటంకాలు సృష్టిస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి కార్పొరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా కేరళలో వామపక్ష ప్రభుత్వం తన కున్న పరిమిత వనరులు అధికారులతో ప్రజలకు మేలు చేస్తున్నది. బీజేపీ ప్రభుత్వం కేరళకు సహకరించకుండా వారి హక్కులను నిరాకరిస్తూ ఆరికంగా తీవ్ర ఇబ్బందులు పెడుతుంది అన్నారు. రాజకీయంగా దాడి చేస్తుందన్నారు. కేరళకు న్యాయబద్ధంగా రావాల్సిన వాటాల ప్రకారం నిధులు కేటాయించకుండా ఆర్థిక ఇబ్బందులు సృష్టిస్తుందన్నారు. ప్రకృతి విపత్తులు, వరదలు వచ్చినా ఆదుకోవడం లేదన్నారు. 15 ఫైనాన్స్ కమిషన్ కేటాయించిన డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో కేరళ ప్రజల హక్కులను కాపాడదామని వారికి అండగా నిలబడదాం. వామపక్ష ప్రత్యా మ్నాయ విధానాలను బలపరుద్దామని పిలుపు నిచ్చారు. కేరళ ప్రభుత్వానికి రావాల్సిన వాటా 57,400 కోట్లు కేంద్రం చెల్లించడానికి కేరళ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. కరోనా సమయంలో కూడా వివక్ష చూపింది. వాయనాడు వరదల్లో బాధితుల సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2,135 కోట్లు అడిగితే 100 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నదన్నారు. పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ , తమిళనాడుకు మాత్రం పెద్ద ఎత్తున సహాయం చేసిందన్నారు. ప్రధానమంత్రి పర్యటించిన ఖర్చులు 45 లక్షలు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం బిల్లు పంపిందన్నారు. వామపక్ష ప్రభుత్వాన్ని అస్థిరపరచడం కోసం మతాల మధ్య ఘర్షణలు పెడుతుందని అన్నారు. కావున కేరళ ప్రజల హక్కులకు అండగా నిలబడదాం. జిల్లా సదస్సుకు వివిధ రంగాల కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారమివ్వండి

- మదనాపురం ఎస్సై శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మదనాపురం

గ్రామాల్లో ఎవరైనా అపరిచిత, కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై శేఖర్ రెడ్డి మండల ప్రజలకు సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పని నిమిత్తం వేరే ఊర్లకు వెళ్లే వారు ఇండ్లలో ఉన్న విలువైన వస్తువులు బంగారం, వెండి, డబ్బు వంటివి వెంట తీసుకొని వెళ్లాలలన్నారు. అదేవిదంగా ఊర్లకు వెళ్తున్నప్పుడు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో కూడా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని పెర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై శేఖర్ రెడ్డి

అందుబాటులో సబ్సిడీ వరి విత్తనాలు

నవతెలంగాణ -మదనాపురం

మండలంలోని రైతులకు సబ్సిడీ ద్వారా వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఈఓ అనిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు పొలం పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలతో వచ్చి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | డిసెంబర్ 22, 2024 | www.navatelangana.com

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరణ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రికలను ఎంఈఓ సత్యనారాయణ శెట్టి టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎండి.నసీర్ మాట్లాడుతూ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో ఈ నెల 28, 29, 30 తేదీలలో జరుగుతున్నాయని, ఈ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామని తెలిపారు. ఈ మహాసభలకు మొదటిరోజు 28న ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే.శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు ఎం.శ్రీనివాస్, రాధాకృష్ణ, లక్ష్మణ్, సమీర్, హరిక, అశోక్, పరంధములు, అలివేల, లక్ష్మీకాంతం తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అని తేలితే చర్యలు తప్పవు



నవతెలంగాణ - వంగూరు

నకిలీ విత్తనాలు అని తేలితే చర్యలు తప్పవని, రైతులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారులు ప్రియదర్శిని హెచ్చ రించారు. మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన జంగయ్య అనే రైతు కల్వకుర్తికి చెందిన ఓ మిల్లు దగ్గర పల్లి విత్తనాలను తీసుకువచ్చి పంట వేయగా సగం సగం మొలిసి కర్రెగా ఎండిపోయినట్టుగా, మొలక ఎత్తక పోవడంతో నాకు అన్యాయం జరిగిందని, రూ.2 లక్షల పెట్టుబడి పెట్టి కవులకు పొలం పట్టి 5 ఎకరాల పల్లి పంట వేశానని, నాకు న్యాయం చేయాలని రైతు పల్లి విత్తనాలు ఇచ్చిన ఆయనపై శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంటనే స్పందించి అగ్రికల్చర్ అధికారులకు జరిగిన ఉదాంతం అంతా చెప్పగా రైతు పొలం దగ్గరికి వెళ్లి ఇచ్చిన సీడ్ పై ఎంక్వయిరీ చేసి నకిలీ విత్తనాలు అని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీడ్ ఫెస్టిసైడ్స్ షాపుల డీలర్లు ఎక్కడ కూడా రైతులకు రసీదులు ఇచ్చిన దాఖలాలు లేవని, రైతులు రశీదులు ఇస్తే అటువంటి సీడ్ షాపుల డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దివ్యాంగులు సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-కొల్లాపూర్

చెయ్యి లేని నిరుపేద దివ్యాంగులకు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ శాఖ ఆధ్వర్యం లో జనవరి నెలలో హైదరాబాదులో బ్యాటరీతో పని చేసే ప్రోస్తటిక్ హ్యాండ్‌ను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ శనివారం ప్రకటనలో తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులు మోచేతి కింద మణికట్టు పైన చేతిలోని అర్హులైన వారు కొల్లాపూర్ పట్టణ శివారులోని రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయం మంత్రి జూపల్లి క్యాంప్ కార్యాలయానికి నేరుగా వచ్చి ఈ నెల 23, 24 తేదీలలో పేర్లు నమోదు చేసుకోవాలని, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. వివరాలకు 9177050558ను సంప్రదించాలని తెలిపారు.

విజయవంతంగా తల్లిదండ్రుల సమావేశం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నంది వడ్డేమాన్ గ్రామంలో తెలంగాణ ఆహారోత్సవ ఆహ్వానం సందర్భంగా నంది వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆత్మీయంగా ఆహ్వానం పలికి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు వారి మానసిక శారీరక ఎదుగుదలకు అందజేయవలసిన పోషక పదార్థాలు వాటి ఆవశ్యకతను వివరించి విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సతీష్, కృష్ణ కుమార్, జయలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



నవతెలంగాణ-కోడేరు

శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండలంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గణితంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ప్రిన్సిపాల్ ఎండి.రఫీ, భార్గవి, శిరీష, మెహరాజ్, స్వప్న, హైమావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండగ కరపత్రం విడుదల



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలోని హోలీ షాలెం చర్చి ఆవరణంలో శనివారం క్రిస్మస్ పండగ పోస్టర్‌ను బిజినపల్లికి చెందిన పాస్టర్ వేదాంతి సంఘ సభ్యులతో కలిసి విడుదల చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా 25న హోలీ షాలేం చర్చి సంఘం వారు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వర్తమానికులు రెవరెండ్ బి.సామ్యూల్ పరంజ్యోతి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పాస్టర్ వేదాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దానం బాలరాజ్, సురేందర్, ప్రసాద్, రవి, బెన్నీ, సేవాగ్ తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరుతో మోసం

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డీ.ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

తరుగు పేరుతో రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డీ.ఈశ్వర్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న వరి కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం పరిశీలించారు. వడ్ల తూకంలో జరుగుతున్న అవకతవకలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ జయంతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టించి పంట పండిస్తే తరుగుల పేర్లతో 40 కేజీలకు 300 గ్రాములు అదనంగా ఒడ్లు కాంటా చేసి రైతుల నిలువు దోపిడి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో రైతులు పంట పండించి వరి కొనుగోలు కేంద్రానికి తెస్తే మాచర్ రాలేదని, హమాలీ లేరని కుంటి సాకులు చూపిస్తూ వడ్లు కాంట చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యానికి 500 రూపాయలు సన్న, లావు వడ్లని తేడా లేకుండా బోనస్ వర్తింప చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తరుగుదల పేరుతో 300 గ్రాముల అదనంగా తీసుకోకుండా, 17శాతం మ్యాచర్ వచ్చిన వడ్లను వెంటనే కాంట చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులుఎస్ హనుమంతు, శ్రీనివాసులు, నాయకులు తిమ్మస్వామి, రాము, సురేష్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

'అమిత్ షాను బర్తరఫ్ చేయాలి'



నవతెలంగాణ - బల్మూరు

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను బర్తరఫ్ చేయాలని.. అతనిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎం), సామాజిక సంఘాలు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్ర పటాలు ప్రదర్శిస్తూ భారీ నిరసన చేపట్టారు. అమిత్ షా ఖబడ్దార్.. అంబేద్కర్ జిందాబాద్.. రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సీపీఐ(ఎం) సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అమిత్ షా అహంకార పూరితమైన, తిరస్కార స్వరంతో మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. అమిత్ షా, బీజేపీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు. మతోన్మాదుల నుంచి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి.లాల్ మమ్మద్, అంజనేయులు, గ్రామ కార్యదర్శి బాబర్, మాసయ్య, బాలేశ్వరయ్య ఆజాం, పర్వతాలు పాల్గొన్నారు.

బిజినేపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని జిల్లా దళిత సంఘ నాయకులు లేట్ల వెంకట్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదేపదే అనడం సరికాదని దానికి బదులు గా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే స్వర్గానికి వెళ్లొచ్చని ఏడు జన్మల పుణ్యమైన దక్కుతుందని ఆయన ఆరోపించారు. సాక్షాత్తు పార్లమెంటులో అమిత్ షా అనడం తన అహంకారానికి నిదర్శనం అన్నారు. దేశంలో అత్యున్నతమైన పదవిలో ఉండి అంబేద్కర్ అవమానించడం సరికాదని రాజ్యాంగాన్ని రిజర్వేషన్ రద్దు చేసే కుట్రలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారని ఇందులో భాగంగా గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నేటి ప్రధాని అంబేద్కర్‌ను ఒక మేధావిగా వర్ణించి నేడు అదే ప్రభుత్వంలో ఉన్న అమిత్ షా ఇలా మాట్లాడడం సరికాదని ప్రపంచ మేధావి అంబేద్కర్‌ను అవమానించే హక్కు మీకు లేదని అంబేద్కర్ అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

చదువుపై ఏకాగ్రతే.. విజయానికి దిక్సూచి

- రిటైర్డ్ ఆర్ఐఓ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ - బల్మూరు

ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై ఏకాగ్రత పెట్టడం వల్ల విజయానికి దిక్సూచి అవుతుందని, విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కలిగి ఉండాలని అందుకు జీవన నైపుణ్యాలు, మెలుకువలు పాటించాలని, జ్ఞానం అనేది ఆయుధం లాంటిదని రిటైర్డ్ ఆర్ఐఓ హన్మంత్ రెడ్డి అన్నారు. మండలంలోని కొడనాగుల జూనియర్ కళాశాలలో శనివారం ప్రత్యేక ప్రేరణ సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సైకాలజిస్ట్, రిటైర్డ్ ఆర్ఐఓ



హన్మంత్‌రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక ప్రియతరగతిలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిదంటు ఉండదని. అందుకు విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మనని కనిపించి పోషించిన తల్లి, తండ్రి, గురువులను మనం నిత్యం పూజించాలని, వారే అసలైన దేవుళ్ళు అన్నారు. నేటి తరం విద్యార్థులు 100శాతం మనస్ఫూర్తి, ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలి, నిరంతర విద్యార్థిగా ముందుకు సాగాలన్నారు. నేటి విద్యార్థినీలు అబల కాదని ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీతోపాటు భారతదేశానికి ఐపీఎస్ అయినా మహిళ కిరణ్ బేడి వారిని స్ఫూర్తి తీసుకోవాలని, అలనాటి చరిత్రలో బుద్ధుడు, శివాజీ, అశోకుడు స్ఫూర్తిని కూడా పొందాలన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్. అంబేద్కర్ నిరంతర విద్యార్థిగా, 25డిగ్రీలు పొందిన మహోన్నత వ్యక్తిగా అపూర్వ జ్ఞానాన్ని పొందారని గుర్తు చేశారు. వ్యక్తులు రూపం రంగుతో, ఎత్తుతో, సంబంధం లేకుండా లాల్ బహదూర్ శాస్త్రి పాశ్చాత దేశాలలో గడగడలాడించి ఔన్నత్యాన్ని నిలిపిన ప్రధానమంత్రిగా తన గొప్పతనాన్ని చాటాడని గుర్తు చేశారు. అబ్దుల్ కలాం కలలు కనండి వాటిని సాకారం చేసుకోండని విద్యార్థి లోకానికి చాటి చెప్పాడు. విద్యార్థులు శారీరక దృఢత్వం కోసం సూర్య నమస్కారాలు, యోగా ప్రాణయామాలను పాటించాలన్నారు. నేటి నుంచి కలంపట్టు, చదువుపై దృష్టి పెట్టు, అద్భుత ఫలితాన్ని సాధించి పెట్టు, అంతిమంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అప్పుడే మన స్థితి గతులను మార్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు శేఖర్, శోభారాణి, అనిత, శైలజ, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, లైబ్రరీయన్ సయ్యద్, అధ్యాపకులు భార్గవి, శ్రీను, మల్లేష్, రమేష్, సత్యం, కృష్ణ, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలో మండలస్థాయి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ నేతలు అచ్చంపేట ఆర్డీఓ మాధవి, ఉప్పునుంతల ఎమ్మార్వో ప్రమీలను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు వెల్టూరి రేణయ్య మాట్లాడుతూ 15ఏళ్లుగా మండల స్థాయి క్రీడలు నిర్వహించుటకు క్రీడాకారులు క్రీడా ప్రాంగణం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో క్రీడలు నిర్వహిస్తున్నటువంటి ప్రాంగణమంతా అవసరాన్ని బట్టి ప్రభుత్వ భవనాలు నిర్మించడం జరిగింది. తర్వాత క్రీడలు నిర్వహించుటకు మరెక్కడ కూడా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయక



పోవడం వలన క్రీడాకారులు చాలా ఇబ్బందులకు గురవుతూ ఉన్నారు. మండలంలో ఉన్న యువకులను ప్రోత్సహించడానికి వాళ్ళ ఆలోచన విధానాలు క్రీడల వైపు మళ్ళించడానికి ఒక మంచి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసినట్లయితే మండలంలో ఉన్న ప్రతి యువకుడు ఉపయోగించుకొని ఆటల పట్ల నైపుణ్యాన్ని పెంచుకొని రాష్ట్ర,దేశ స్థాయిలో ఎదిగే అవకాశం ఉంటుంది. యువకులు శారీరకంగా దృఢంగా ఉండటానికి చెడు మార్గంలో వెళ్లకుండా మత్తు డ్రక్స్ లాంటి పదార్థాలకు దూరంగా ఉండడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి కాబట్టి రానున్న రోజుల్లో పిల్లలని క్రీడల్లో రాణించేందుకు మండల కేంద్రంలో విశాలమైనటువంటి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి క్రీడాకారుల అభివృద్ధికి ప్రోత్సహించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లే లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మొగిలి మహేష్, అంతటి శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గోవింద సింగ్, బొల్లే రేణయ్య, నరేందర్ రెడ్డి, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

విద్యా సహకారాన్ని సద్వినియోగం చేసుకోండి

- కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి
- నిరుపేద మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సీఎల్ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సీఎల్ఆర్ సంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు.

శనివారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8, 9, 10 వతరగతి మెరిట్ విద్యార్థులకు విద్యార్థులకు 3 నెలలకు సంబంధించిన రూ.54వేల నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు.

ఈ మెరిట్ పారితో షకాన్ని దాత సి.దామోదర్ రెడ్డి గత 8 సంవత్సరాలుగా మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమన్నారు. విద్య సహాయ దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ చల్మారెడ్డి, ఉపాధ్యాయులు మురళీధర్ రెడ్డి శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండాలి

- డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండాలని డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గదులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని గదులు, పై కప్పు పెంకులు ఊడిపోవడం గమనించి ఫోటోల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులను రిపోర్టు ద్వారా పంపాలని సిబ్బందికి సూచించారు. వాటిని ఎస్టిమేషన్ వేసి పునరుద్ధించడానికి గాని, లేదా డిస్మిటల్ చేసి కొత్త భవనం నిర్మించడానికి ఎస్టిమేషన్ వేస్తామని ఆమె సూచించారు. ఆమె వెంట డీఐఓ డాక్టర్ రవికుమార్, డీపీఓ రేనయ్య, కార్యాలయ ఫార్మాసిస్ట్ సంపత్ కుమార్, సిబ్బంది ఉన్నారు.



ఆశ వర్కర్ల బస్సు జాత పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఉప్పునుంతల

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు నిర్ణయించి అమలు చేయాలని, 2025 ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15 నుంచి 31వ తేదీ వరకు బస్సుజాత నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి చింతల నాగరాజు, ఆశ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, పార్వతమ్మ తెలిపారు. శనివారం మండల స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముందు ఆశ వర్కర్లా బస్సు జాతా పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాల సమస్యలు పరిష్కరించాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేసినా ఇప్పటికీ నిరంతరం పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అందుకే ఆశా వర్కర్లను పోరాటానికి సంసిద్ధం చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా బస్సు జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. 31న వేలాది మందితో హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. బస్సు జాత ఈనెల 24న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని జిల్లాలోని ఆశా వర్కర్లు అందరూ జిల్లా కేంద్రానికి తరలివచ్చి బస్సు జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ మండల నాయకురాలు పద్మ, పార్వతమ్మ, లక్ష్మి, రేణమ్మ తదితరులు పాల్గొన్నారు.


యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షునిగా జంగయ్య



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని రంగాపూర్ గ్రామంలో స్కూలు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జంగయ్యకు యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల పలువురు ఉపాధ్యాయుల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. యూటీఎఫ్ మండల అధ్యక్షునిగా బాధ్యతలు నాకు అప్పజెప్పినందుకు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ముందుండి నిజాయితీతో బాధ్యతాయుతంగా న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.

జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమేష్ నాయక్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

స్థానిక మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న రమేష్ నాయక్‌ను జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రమేష్ నాయక్‌ను తహసీల్దార్ జే.కే.మోహన్, ఆర్ఐ వెంకటేష్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. అలాగే తహసీల్దార్‌ను, ఆర్ఐలను మండల కాంగ్రెస్ నాయకులు బండి సాయి బాబు, కటిక శివాజీ, గుటకాడి లింగస్వామి, కురుమూర్తి, మల్లేష్ తదితరులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రమేష్ నాయక్ తాను పనిచేసిన ప్రజల మనలను పొందాడని, అదేవిధంగా ఉద్యోగస్తులతో సన్నిహితంగా ఉండటం వల్ల ఆయనకు ఈ పదవి లభించిందని, జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి పేరు తెచ్చినందుకు తాను, సిబ్బంది, మండల ప్రజలు అభినందిస్తున్నామని అన్నారు.

సబ్సిడీ వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

- మండల వ్యవసాయ అధికారిని శిరీష



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని రైతులకు కొత్తరకం వరి విత్తనాలను సబ్సిడీ ధరకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారిని శిరీష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వరి విత్తనాలు 10 కేజీల సంచులలో ఉన్నాయని, సబ్సిడీ పోను ఒక్కొక్క 10 కేజీల సంచికి 310 రూపాయలు చెల్లించి రైతులు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ రకం వరి పంటను వేయడం వల్ల రైతులు అధిక లాభం పొందవచ్చునని, సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు, పెద్ద కారుపాముల ఏఈఓ జానకి రాములు, పెద్దకొత్తపల్లి ఏఈఓ ముజీబ్, రైతులు సురేందర్ రెడ్డి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మర్రికి పితృ వియోగం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి స్వగ్రామం తిమ్మాజిపేట మండలం నేరాలపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తండ్రి మరణం తీరని లోటని బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

మర్రి జనార్ధన్ రెడ్డికి పలువురి పరామర్శ..

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాప్ రెడ్డి, నాగం శశిధర్ రెడ్డి, మాదాసి విజయ్ కుమార్, బీజేపీ నాయకులు దిలీపాచారి, మండల నాయకులు జోగు ప్రదీప్, వెంకటేష్, రాందేవ్ రెడ్డి పలురు పరామర్శించారు.

జీవో 317 బాధితులకు ప్రభుత్వ హామీని అమలు చేయాలి

• టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య



నవతెలంగాణ-నారాయణపేట

జీవో 317 బాధితులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య డిమాండ్ చేశారు. జీవో 317 సమస్యలపై దాటవేత వైఖరి పట్ల రాష్ట్రంలోని ఉపాధ్యాయులంతా తీవ్రంగా నిరసిస్తున్నారని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. కానీ భార్యాభర్తలు, ఆరోగ్య కారణాలతో బదిలీలకు జీఓలోనే అవకాశం ఉన్నదని, స్థానికత కోల్పోయిన వారి గురించి నిర్ణయం చేయకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసిందని బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, రెండేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు క్లియర్ చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కాకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో నల్గొండ కేంద్రంలో జరిగే రాష్ట్ర మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.రవికుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శివరాములు, కె.బాలాజీ కోశాధికారి భీమయ్య, జిల్లా కార్యదర్శులు కృష్ణగౌడ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు : షీ టీమ్





నవతెలంగాణ-నారాయణపేట

అమ్మాయిలను వేధిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని షీ టీమ్ పోలీసులు హెచ్చరించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ లైన్ హైస్కూల్లో షీ టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు షీ టీమ్ విధుల పైన, గుడ్ టచ్, బాడ్ టచ్, బాల్యవివాహాలు, అపరిచిత వ్యక్తుల నుంచి అప్రమత్తంగా ఉండాలని, సెల్‌ఫోన్ అధిక వినియో గం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన లేదా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన వెంట పడి, వేదించి సతాయించిన వెంటనే షీ టీం నెంబర్ 8712670398కు కాల్ చేయాలన్నారు. మీ పేరు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, అలాంటి పనులు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆకతాయిలు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా షీ టీమ్‌కి ఫిర్యాదు చేయాలని కోరారు. సైబర్ మోసాలకు గురై బాధితులు డబ్బు రూపకంగా నష్టపోయిన యెడల వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆహారోత్సవం




నవతెలంగాణ-ఊట్కూర్

ప్రతి ఒక్కరూ పాటించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కాంబ్లే అన్న మండల పరిధిలోని నిడుగుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆహారోత్సవం-ఫుడ్ ఫెస్టివల్ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కాంబ్లె మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ఫుడ్ పాయిజాన్ ఘటనలు జరుగుతున్నందున విద్యార్థులు శుచి శుభ్రతను పాటించాలని ఆ దిశగా తల్లిదండ్రులు కూడా పిల్లల ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలని సూచించారు. జంక్ ఫుడ్ తినడం వలన కలిగే నష్టాలను, పౌష్టికాహారం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు ఇంటి దగ్గర చేసుకొని వచ్చిన ఆహారాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి రుచి చూసి వారిని అభినందించారు. అలాగే ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గణితానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లత, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, మొహమ్మద్ తఖి, శ్రీనివాస రావు, హిదాయాతుల్లా, ధనుంజయ, సుజాత, అంజనేయులు, శ్రీనివాస్, రవి, నర్సింహా, అటెండర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం, యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం

• ఆర్ఎస్ఐ శివశంకర్



నవతెలంగాణ-నారాయణపేట

శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగా నిర్వహించగలమని, మనస్సు ప్రశాంతత గురించి ధ్యానం, యోగా చేస్తూ ఉండాలని, ధ్యానం, యోగ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ రామాంజనేయులు, ఆర్ఎస్ఐ శివశంకర్‌లు అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం ఆర్మ్డు రిజర్వ్ పోలీసులకు ధ్యానం యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ శివశంకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవ చ్చని అన్నారు. ధ్యానం యోగ చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ప్రశాంత త లభిస్తుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వర్తించగలమని తెలిపారు. కావున ధ్యానాన్ని యోగాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ గద్దె అంజ నేయులు మాట్లాడుతూ మనమందరం కలిసికట్టుగా జీవితాలను మార్చు దామని, ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ధ్యానం, యోగ చేయాలని ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, ధ్యానం ఏ విధంగా చేయాలి, ఎప్పుడు చేయాలి, నియ నిబంధనలు తదితర అంశాల గురించి అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు, పతాంజలి యోగ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ కానీ వారి నుంచి వివరాలు స్వీకరణ



నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో రైతు వేదిక భవనంలో శనివారం విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్ ఇంకా కాని వాళ్ళ దగ్గర నుంచి వివరాలను విద్యుత్ శాఖ ఏఈ శీను ఆధ్వర్యంలో సేకరించారు గృహ జ్యోతి అయి ఉండి పాత విద్యుత్ బకాయిలు ఉన్నవారు, బిల్లులు చెల్లించాలని సూచించారు. విద్యుత్ మీటర్లు లేని వారు గ్రామంలో ఉంటే వెంటనే నూతన విద్యుత్ మీటర్లు తీసుకోవాలని ఏఈ సూచించారు. దాదాపు 50 మంది దాకా నుంచి దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, విద్యుత్ శాఖ లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

కేరళను ఆర్థిక దిగ్బంధంలో ఉంచుతున్న కేంద్ర ప్రభుత్వం

• రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్



నవతెలంగాణ-నారాయణపేట

ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిలబడుతున్న కేరళను కేంద్ర ప్రభుత్వం ఆర్థిక దిగ్బంధంలో ఉంచుతున్నదని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం జరిగిన కేరళ సంఘీభావ సభలో టి.సాగర్ ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రాల హక్కులను కాలరాసే జమిలీ ఎన్నికలకు వ్యతిరేకంగా ఉన్న కేరళపై కక్ష సాధింపులకు కేంద్రం పాల్పడుతుందని విమర్శించారు. కేరళ రాష్ట్రంలో 16 రకాల కూరగాయలు, పంటలకు మద్దతు ధర అందిస్తున్నదని అన్నారు. వరికి క్వింటాల్ మద్దతు ధర రూ.2,850, రైతు ఆత్మహత్యల నివారణకు రైతు రుణ విమోచన చట్టాన్ని తీసుకొచ్చిన మొట్టమొదటి రాష్ట్రం కేరళ అని, మత సామరస్యాన్ని కాపాడడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని అన్నారు. 100 శాతం అక్షరాస్యతను సాధించిన రాష్ట్రం కేరళ కాబట్టి ప్రజా ఉపయోగకరమైన విధానాలను అవలంభిస్తున్న కేరళ ప్రభుత్వం పైన కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. జీఎస్టీలో 63శాతం కేంద్రం తన వాట తీసుకోవడం రాష్ట్రాలను దోపిడీ చేయడమేనని విమర్శించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలను మానవ మనగడకు ముప్పు వాటిల్లే పైరస్థపై విరోచితంగా ఎదుర్కొంటున్నదన్నారు. అనేక విపత్తులకు గురవుతున్న కేరళకు విదేశీ సహకారం అందకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డు కుంటున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యుత్ సవరణ బిల్లుతో రైతులకు సామాన్యులకు తీవ్రనష్టం వాటిల్లుతుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, ప్రజా సంఘాల నేతలు అశోక్, బాలప్ప, దస్తప్ప, జోషి, గోవింద రాజ్, శివకుమార్, లాలప్ప పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థుల తల్లిదండ్రుల రాస్తారోకో



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో గత పది రోజుల నుండి విద్యార్థులకు విద్యాబోధనలు లేక విద్యార్థులు ఆగమే గోచారంలో ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం యాదగిరి రోడ్డులోని కేజీబీవీ పాఠశాల ముందర విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. వీరికి మద్దతుగా పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. గత పది రోజుల నుంచి తమ సమస్యను పరిష్కరించి తమను రెగ్యులరేషన్ చేయాలని చెప్పి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో కస్తూర్బా గాంధీ బాలికల, కళాశాల పాఠశాలలో గత పది రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి ఉన్నది. ఈ పది రోజులలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించిన పరిస్థితి లేదనేది స్పష్టంగా అర్థమవుచున్నది. 3వ శనివారం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అంతా హాస్టల్ దగ్గర రావడం జరిగింది. ఉదయం 10:30 నుంచి పేరెంట్స్ అంతా అక్కడనే వెయిట్ చేసినా వాళ్ల పిల్లలతో మాట్లాడడానికి విద్యార్థులను బయటికి వదలకపోవడంతో తల్లిదండ్రులంతా కోపంతో మా పిల్లల్ని మమ్మల్ని కలవనివ్వరా మాట్లాడనివ్వరా అని, హాస్టల్ ముందు యాదిగిరి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. దాదాపు గంట సేపు రాస్తారోకో నిర్వహించిన విద్యాశాఖకు సంబంధించిన అధికారులు ఎవరూ రాకపోవడంతో అలాగే కూర్చుంటామని మొండికేసి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘ నాయకులు కూర్చున్నారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి విద్యార్థుల్ని కలవాలంటే పర్మిషన్లు కావాలి అనుమతి తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులతో దురుసుగా ప్రవర్తించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కోపంతో వారు మమ్మల్ని రమ్మనలేదు. స్వచ్ఛందంగా మేమే వచ్చి కూర్చున్న మా పిల్లల్ని కలవడానికి మాకు పర్మిషన్లు కావాలని పోలీసులని నిలదీయడం జరిగింది. దీనితో పోలీసులు చేసేది ఏమీ లేక విద్యాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో రాస్తారోకు విరమింప చేశారు. టెన్త్ క్లాస్ ఎగ్జామ్ షెడ్యూల్ కూడా వచ్చి ఉన్నది. విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది. తక్షణమే సర్వశిక్షన్ అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు క్లాసులు బోధించే రకంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి అన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల విద్యా బోధనలు విని చదువుకుంటే రాణించగలరు

• పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప



నవతెలంగాణ-ఊట్కూర్

పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను ఇంటి దగ్గర కూడా చదువుకుంటే విద్యార్థులు చదువుల్లో బాగా రాణించగలరని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింగప్ప అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దపొర్ల గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు అనురాధ, శివరాణి బాయిలు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతికి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య వారధి లాగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు పాఠశాలలో సమయానికి రెట్టింపు సమయం విద్యార్థుకు ఇంటి దగ్గర ఉంటారని, పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన విద్య బోధనాలని ఇంటి దగ్గర చదువుకుంటే విద్యార్థులు చదువులో బాగా రాణించగలరన్నారు. అనంతరం ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పరీక్షల నిర్వహణకు ఎంతో ఉపయోగపడే ప్రింటర్‌ను 23వేల రూపాయలతో తీసుకొని వచ్చి దానిని సమావేశంలో ఆవిష్కరించారు. అలాగే విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ అనురాధ, శివరాణి బాయి విద్యార్థుల తల్లిదండ్రుల చేత విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం కృష్ణ, షబానా, రాజశ్రీ, అశోక్ విద్యార్థుల కుటుంబ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంద్రమ్మ ఇండ్ల సర్వే చేయండి

• ఎంపీడీవో ధనంజయ గౌడ్

నవతెలంగాణ-ఊట్కూర్

ఇంద్రమ్మ ఇండ్ల ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా సర్వే చేయాలని ఎంపీడీవో ధనంజయ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లో గత కొన్ని రోజుల నుంచి జరిగే ఇంద్రమ్మ ఇండ్ల సర్వేను శనివారం ఎంపీడీవో ధనంజయ గౌడ్ సర్వేర్‌లతో మాట్లాడుతూ రోజుకు ఎన్ని ఇల్లుల సర్వేలు చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఏమేరకు నమోదు చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. సర్వే సరళి పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ఇళ్లను సందర్శించి ఎంతమంది ఇంట్లో ఉంటారు. ఇది సొంత ఇల్లేనా. ఇక్కడ కొత్త ఇల్లు కట్టుకుంటారా. లేదంటే వేరే ఎక్కడైనా ఏమైనా స్థలం ఉందా ఉంటే ఎన్ని గజాలు ఉందని తదితర అంశాల పై క్షుణ్ణంగా వివరాలను సేకరించి తప్పులను ఆస్కారం ఇవ్వకుండా ఆన్‌లైన్ నమోదు చేయాలని సూచించారు. వివరాలు నమోదులు ఎటువంటి నిర్లక్ష్యం



తగ్గదని సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఇంద్రమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న సర్వేయర్ పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో ఇంద్రమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి అంశాన్ని పరిగణలో తీసుకొని ఆన్‌లైన్‌లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయడం జరుగుతుందని సర్వేయర్ గణేష్ అన్నారు గ్రామంలో మొత్తం 800 ఇళ్ల సర్వే చేయాల్సి ఉందని, వాటిలో దాదాపు 100 పైగా సర్వే పూర్తి చేయటం జరిగిందన్నారు. గ్రామంలో మిగిలిన వాటికి డిసెంబర్ చివరి వరకు సర్వే పూర్తి చేయడనికి ప్రణాళిక ప్రకారం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక్కొక్కసారి రాత్రి వరకు కూడా ఫీల్డ్‌లో ఉండి సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి తప్పు లేకుండా పకడ్బందీగా ఇంద్రమ్మ ఇళ్ల సర్వే చేయడం జరుగుతుందన్నారు.



మరికల్ : మండల పరిధిలోని పలు, గ్రామాలలో శనివారం ఇంటింటి సర్వే చేపట్టారు. మండల కేంద్రంలో హనుమన్వాడలో సర్వే చేస్తుండగా ఇంటి యజమానులు ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇల్లు12 సంవత్సరాల నుంచి పెంకుటిల్లులో జీవనోపాధి కొనసాగిస్తున్నామని, పంచాయతీ సెక్రెటరీ శ్యాం సుందర్ రెడ్డికి వివరించారు. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఇప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో మా ఇల్లు వస్తదని రేవంత్ రెడ్డి సీఎం నిరుపేదలను ఆదుకుంటాడని మాకు ఇల్లు ఇవ్వాలని కోరుకుంటూ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబాలకు మాకు ఇల్లు లేవు మాకు ఆదుకోవాలని దరఖాస్తు చేసుకోవడంతో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదలకు ఇల్లు కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంటి దగ్గరకు వచ్చి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు. ఎంపీ ఓ పావని మాట్లాడుతూ మండల మొత్తం ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు 9,357 ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చినావని తెలిపారు. నేటి వరకు మొబైల్‌లో సర్వర్ ప్రాబ్లం చాలా ఇబ్బందిగా ఉంది. అయినా పంచాయతీ సెక్రెటరీ స్పందిస్తూ నేటి వరకు 2600 ఆన్‌లైన్ దరఖాస్తులు పూర్తి అయినట్లు తెలిపారు. మండల మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం, పూసలపాడు, వెంకటాపూర్, తీలేరు, పల్లె గడ్డ, కన్మనూర్, ఎలిగేండ్ల, అప్పంపల్లి, పెద్ద చింతకుంట, ఎగ్లాస్పూర్పూ, చిత్తానూర్, పసుపుల, బుడ్డగం తండా, మాధ్వార్ పలు గ్రామాలలో ఇంటి యజమానులు మాట్లాడుతూ నిరుపేదలకు ఇల్లు లేవని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న యజమానులకు సర్వే చేపట్టినందుకు మండల, గ్రామ ప్రజలు, సీఎం నిరుపేదల ఆదుకుంటాడని నాకు నమ్మకం ఉందని పేదవాళ్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

రేపు జరిగే నిరసనను జయప్రదం చేయండి

• ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి



నవతెలంగాణ-నారాయణపేట

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు నాయకుడు జగజిత్ సింగ్ దల్లేవాల్ ఢిల్లీ పంజాబ్ సరిహద్దులో 24 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ఆయన ఆరోగ్యం క్షణిస్తుందని, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి చలనం లేదని దీనిపై సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆందోళన వ్యక్త పరుస్తూ తక్షణమే రైతు సంఘాలతో కేంద్ర ప్రభుత్వం చర్చించాలని, ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలనీ, రైతుల న్యాయమైన పోరాటంపై అణిచివేత ఆపాలని, గ్రేటర్ నోయిడా జైల్లో ఉన్న రైతులను విడుదల చేయాలని, అగ్రి మార్కెటింగ్‌పై కొత్త జాతీయ విధాన ముసాయిదాను ఉపసంహరించుకోవాలని, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో డిసెంబరు 23న కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక కార్పొరేట్, మార్కెటింగ్ జాతీయ విధాన పత్రాలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా నారాయణపేట జిల్లాలో నారాయణపేట, మక్తల్, ఊట్కూర్, ధన్వాడ, దామరగిద్ద, కోస్గి తదితర కేంద్రాలలో డిసెంబర్ 23న నిరసన ఉంటుందని రైతులు అధిక మొత్తంలో హాజరై జయప్రదం చేయాలని రైతాంగానికి పిలుపునిచ్చారు.

లీకేజీ కారణంగా నీటి సరఫరా ఉండదు..

నవతెలంగాణ-మరికల్

మరికల్ నుంచి నారాయణపేట పోయే దారిలో కొత్త తండా దగ్గర మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్నదునా లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి 22-12-2024 సాయంత్రం 6 గంటల నుంచి 23-12-2024 సాయంత్రం 6గంటల వరకు 24గంటలు నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుంది. ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 24 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట మరియు మక్తల్ ఆసెంబ్లీ నియోజకవర్గాలలోని (దేవరకద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు) పూర్తిగా, కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, ధన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్, నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు, 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదు కావున ప్రజలందరూ సహకరించగలరని కోరుతున్నారు.

'గణిత శాస్త్రానికి రామానుజన్ సేవలు మరువలేనివి'



నవతెలంగాణ-ఊట్కూర్

భారతీయ గణిత శాస్త్రజ్ఞులలో పేరు ప్రఖ్యాత లు సంపాదించిన వారిలో శ్రీనివాస రామానుజన్ ఒకరని వారి సేవలు మరువలేనివి అని మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని సీపీఎస్ పాఠశాల ప్రధా నోపాధ్యాయులు గురునాథ్ అన్నారు. పాఠశాలలో శనివారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి కాకుండా ప్రపంచ దేశాలన్నింటికీ కూడా రామానుజన్ గణిత జ్ఞానం ఎంతో అవసరమన్నారు. 1729 సంఖ్యను రామానుజన్ సంఖ్య అంటారని, ఈ సంఖ్యను రెండు సంఖ్యల యొక్క ఘనాల మొత్తంగా, రెండు విధాలుగా రాయగలిగే అతి చిన్న సంఖ్య అన్నారు. విద్యార్థులచే 1729 సంఖ్య రూపంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయుల బృందం గోపాల్, శిరీష, భ్రమరాంబ, వసుంధర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : గణిత మేధావి రామానుజన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో రిషి హై స్కూల్, మణికంఠ కళాశాలలో శనివారం రామానుజన్ చిత్ర పటానికి పూలమాలతో ఉపాధ్యాయులు, అధ్యాపకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిషి హై స్కూల్ కరస్పాండెంట్ ఎస్.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ ప్రపంచ గణిత శాస్త్రం మేధావిలలో భారతదేశ గర్వించదగ్గ మేధావి రామానుజన్ అని కొనియాడారు. మణికంఠ కాలేజీలో విద్యార్థులకు క్విజ్ కాంపి టీషన్ ఏర్పాటు చేసి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. రామానుజన్ గురించి అధ్యాప కులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మ్యాథమెటిక్స్ టీచర్స్‌కి



విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టిఎల్ వెంకటేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ ముస్తక్ అన్సారి, సజి కరస్పాండెంట్ నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి, అధ్యాప కులు, ఉపాధ్యాయులు రఘు, అనిత, స్వప్న, మంజుల, శ్రీకాంత్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజ్, నాగరాజు, కురుమూర్తి, లావణ్య, శ్రీలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ -గద్వాల
ఆదివారం | డిసెంబర్ 22. 2024 | www.navatelangana.com

సీఎం సహాయం నిధి చెక్కులందజేత



నవతెలంగాణ- ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె.టి దొడ్డి మండలా వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు చక్రధర్ రావు ఉరుకుందు, వెంకటన్న గౌడ్, షుకుర్ చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి,గోపి, ఆంజనేయులు , టీచర్ గోవిందు, రెహమన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞానపు బానిసత్వాన్ని తొలగించేది అక్షరమే



నవతెలంగాణ- ధరూర్

అజ్ఞానపు బానిసత్వాన్ని తొలగించేది అక్షరాయుధమేనని ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్తున్నానని తెలిపారు అవసరమైతే తన సొంత ఖర్చులతో కూడా కొంత సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని అందిస్తానని యువ నాయకులు గాజుల కృష్ణారెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల కేటి దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో యువ నాయకులు గాజుల,కృష్ణారెడ్డి ఎంఈఓ వెంకటేశ్వరరావు తో కలిసి విద్యార్థి తల్లి దండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో హాజరైయ్యారు. ఈసందర్భంగా వారు మండలంలో చాలా గొప్పగా ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్తున్నానని తెలిపారు. అవసరమైతే తన సొంత ఖర్చులతో కూడా కొంత సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని అందించినందుకు కృషి చేస్తానని హామీని ఇచ్చారు.అజ్ఞానపు బానిసత్వాన్ని తొలగించేది అక్షరాయుధం మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వరరావు కొండాపురం గ్రామ యువకులు ఎల్ రాజు, నారం సుధాకర్, కే రవి, పవన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం చేయండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం చేయండని తెలంగాణ ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కమిటీ సభ్యులు తెలిపారు. కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నా తర్వాత ప్రజల ఆశలు ఆకాంక్షాలన్నీ అడి ఆశలైన వేళ.....మలి దశ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజాస్వామిక తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ సమాజం ఏడు దశాబ్దాలుగా ఆ అలుపెరుగని పోరాటం చేసింది .ఇప్పటికి చేస్తుంది .అమరుల త్యాగాలతో 1200 మంది విద్యార్థి యువకుల బలిదానాలతో భౌగోళిక తెలంగాణ రూపంలో అది నెరవేరింది .కానీ మొదటి నుండి తెలంగాణ ప్రజా ఫ్రంట్ దోపిడి పీడనలేని ప్రజాస్వామిక తెలంగాణకై మహనీయుల ఆశయం సాధనకై ప్రజల పక్షాన పోరాడుతుంది.మలిదశ తెలంగాణ ఉద్యమం 1990 లలో ప్రారంభమైనది. తెలంగాణ మేధావులు రచయితలు కవులు కళాకారులలో చర్చనీయాంశంగా కొనసాగుతున్న తెలంగాణ పదానికి 27 డిసెంబర్ 1997న ప్రజాస్వామిక తెలంగాణ డిక్లరేషన్ వరంగల్ గడ్డమీద ప్రజలు. ప్రజాస్వామిక వాదులు వరంగల్ డిక్లరేషన్ స్ఫూర్తిదాయకంగా ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణకై మలిదశ తెలంగాణ ఉద్యమం తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తున్న సందర్భంలో. ఆంధ్రావలస పాలకులు భయపడిపోయి ఉద్యమాన్ని ఆపాలని కుట్రలు పన్ని తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత. కనకాచారి .వనిపెంట వెంకటేశ్వర్లను .నరహంతకు కిరాయి మూకలతో నరికి హత్య చేశారు .ఈ క్రమంలోని ఎంతోమంది నికార్సైన తెలంగాణ ఉద్యమకారులను ఆంధ్ర పాలకులు బలి తీసుకున్నారు. అయినా ఉద్యమం ఆగలేదు. కామ్రేడ్ బెల్లీలలలితతో పాటు అనేకమంది అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ సకలజనుల సమ్మెలతో .మిలియన్ మార్చ్ ల తో తెలంగాణ ఊరు వాడ కదనరంగమై కదం తొక్కింది .దశాబ్దాల తెలంగాణ ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కల ఇంకా మిగిలే ఉన్నదన్నారు. సంకర ప్రభాకర్ మన్యంకొండ, గోపాల్, ఇక్బాల్, నాగరాజు, నాగర్ దొడ్డి వెంకట రాములు పాల్గొన్నారు

పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ

నవతెలంగాణ-అలంపూర్

ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని డిఎస్పి సత్యనారాయణ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం అలంపూర్ పోలీస్ స్టేషన్ ని డిఎస్పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి సత్యనారాయణ మాట్లాడుతూ,గ్రామాల లో విజిబుల్ పోలింగ్ ను పెంచి, మరింత నిఘా ఉంచాలని, స్టేషన్ రిసెప్షన్, సిబ్బంది పనితీరును, రికార్డులను పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదుల పై ఎలాంటి చర్యలు తీసుకున్నారని డిఎస్పి స్టేషన్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల గురించి ఎస్సై ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలను, మెన్ బ్యారక్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, సరి హద్దు గ్రామాలలో పిడిఎస్, ఇసుక, ఇతర అక్రమ రవాణ పై నిఘా ఉంచి పట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ లో మొక్కలు నాటి స్టేషన్ ఆవరణలో పర్యావరణాన్ని సంరక్షించాలని ఆదేశించారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదును డిఎస్పి స్వీకరించి కేసును త్వరగ చెదించడం పై ఎస్సై కు తగు సూచనలు చేశారు.



టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్య వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి

నవ తెలంగాణ- అలంపూర్



టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్య వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం అలంపూర్ మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయం నందు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మాహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అశోక్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి రమేష్ మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాముడు, సీనియర్ నాయకులు మాబు సాబ్, కే సుజ్ఞానం, స్వరాజ్ బాబు, కే రాజకుమార్, వెంకటరాముడు, వెంకటస్వామి, మధు నాయుడు, చిన్న మద్దిలేటి, సాంసంన్, సుందర్ రాజు, రాజశేఖర్, శ్రీనివాసులు, ముస్తాక్ అహ్మద్, మునిస్వామి, అనిల్ కుమార్, రమణారెడ్డి, పెద్దయ్య నాయుడు,మహిళ ఉపాధ్యాయులు ఎం సుజాత, అన్నపూర్ణ, మరియమ్మ అశ్విని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బోనస్ నగదును రైతుల ఖాతాలలో జమ చేయాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన బోనస్ నగదును రైతుల ఖాతాలలో వెంటనే జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉప్పేర్ నరసింహ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన నగదును రైతుల ఖాతాల లో జమ చేయకపోవడం వల్ల రైతులు ప్రభుత్వ అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా క్వింటాల్ కు 500 బోనస్ ను వెంటనే రైతుల ఖాతాల లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

మిలర్ల కు కేటాయించిన ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అధికార పార్టీ నాయకుల మధ్య ఉన్న వర్గ బేధాల వల్ల కృత్రిమ ఇసుక కొరతను సృష్టిస్తున్నారని, దీనివల్ల నిర్మాణారంగ కార్మికులకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు రెగ్యులర్ కోసం చేస్తున్న నిరవధిక సమ్మె కు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్ర



ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కోర్టు సముదాయాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారుల ఎంపిక పారదర్శకంగా జరిపి పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వం అందించే వివిధ రకాల సంక్షేమ పథకాలు మధ్య దళారుల పాలవుతున్నాయని,ఇటీవల సదరం పింఛన్ల పై వివిధ పత్రిక లలో వస్తున్న కథనాలే అందుకు ఉదాహరణ అని అన్నారు. అర్హులైన వృద్ధులు వికలాంగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే అనర్హులు మాత్రం రాచ మార్గంలో పింఛన్లను పొందుతున్నారని విమర్శించారు. జిల్లాలో కొన్ని విభాగాల్లో కార్మిక వర్గం కష్టపడి పని చేస్తున్నప్పటికి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కావెంజర్ లకు 3 నెలల నుండి వేతనాలు లేక అవస్థలు పడుతున్నారని,తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ సమన్వయం చేసుకొని వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న స్వీపర్ కార్మికులకు,వారి నియామకం సందర్భంగా ఒక్కొకరికి 12000 రూపాయలు వేతనం ఇస్తామని చెప్పి, వారి వేతనాలతో కోత విధిస్తున్నారని తెలిపారు.మొత్తం ఎంత మంది కార్మికులు పని చేస్తున్నారు,వారికి ఎంత చెల్లిస్తున్నారు అనే అంశాల పై కలెక్టర్ గారు పర్యవేక్షణ చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు, వివి నరసింహ మద్దిలేటి ,తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి: సీఐటీయూ

నవతెలంగాణ-జోగులాంబగద్వాల

తమ సమస్యల పరిష్కారం కోరుతూ హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న కార్మికుల, అక్రమ అరెస్టులను ఖండించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు గట్టన్న కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సీఐటీయూ కార్యాలయంలో చేసిన విలేకరుల సమావేశంలో హజరై ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. కనీస వేతనం 26,000గా నిర్ణయించి అమలు చేయాలని, కేటగిరిల వారిగా వేతనాలు చెల్లించాలని,ప్రతి నెల 5వ తేదీ లోపు సక్రమంగా వేతనాలు చెల్లించా లన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి తమ రాష్ట్ర కమిటీ



పిలుపు ఇచ్చిందని తెలిపారు. కానీ ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లకుండా జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉన్న కార్మిక వర్గ నాయకత్వాన్ని పోలీసు యంత్రాంగం అదుపులోకి తీసుకొని కార్యక్రమాన్ని అడ్డుకున్నదని విమర్శిం చారు. ప్రభుత్వ ఈ నిరంకుశ విధానాలను కార్మిక వర్గం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి వివి నరసింహ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ పోకడలను ప్రస్తుత ప్రభుత్వం కూడా అనుసరిస్తున్నదని, ప్రజా స్వామ్య పద్ధతులలో తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మిక వర్గాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు, మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు అడగడం లేదన్నారు.కాంగ్రెస్ ఎన్నికలలో వారికి ఇచ్చిన హామీలనే వారు అడుగుతున్నారని, ప్రజాస్వామిక వాతావరణం కల్పిస్తామనడం కాంగ్రెస్ పార్టీ హామీలలో ప్రధానమై ందన్నారు. కానీ నేడు అప్రజాస్వామిక విధానాలను కొనసాగిస్తూ కార్మిక హక్కులకు విఘాతం కలిగిస్తున్న దని విమర్శించారు. ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన మున్సిపల్ కార్మికు లందరినీ వెంటనే విడుదల చేసి, మున్సిపల్ వర్కర్లతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారం కృషి చేయా లన్నారు. లేని పక్షంలో కార్మిక వర్గాన్ని కలుపుకొని దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, గద్వాల మండల కన్వీనర్ రాజేష్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు శివ కార్యదర్శి.రవి నాయకులు మన్యం పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ -గట్టు

మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రెప్ప మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్‌ని చులకనగా మాట్లాడడం హేయమైన చర్య దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ని చులకనగా మాట్లాడారని తెలిపారు. అంబేద్కర్ ని అవమానిస్తే రాజ్యాంగాన్ని అవమానించినట్టు దేశాన్ని దేశ ప్రజలను అవమానించినట్టేనని అన్నారు. కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. పార్లమెంటు సభ్యత్వం నుండి ఆయనను వెంటనే తొలగించాలన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) గట్టు మండల కార్యదర్శి తిమ్మప్ప, బద్రి ఆరగిద్ద ,జయప్ప ,మల్లాపురం ,గ్రామ కార్యదర్శి రాయపురం కర్రెప్ప,గ్రామ కార్యదర్శి రాముడు, నాగేష్, ఆచారి, పాల్గొన్నారు,

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

- తల్లిదండ్రుల సమావేశం
- హాజరైన ఎంఈఓ



నవతెలంగాణ- ధరూర్

ధరూరు మండల పరిధిలోని రేవలపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి జిహెచ్ఎం ఎంఈఓ రవీంద్రబాబు హాజరై విద్యార్థుల ఏపీ ఏ ఆర్ విషయం గురించి తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులను చాలా బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మిగిలిన 90 రోజులు కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మల్దకల్ :మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



లో,మండలంలోని పెద్దదొడ్డి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా గౌరవ మండల విద్యాధికారి శ్రీ సురేష్ పాల్గొని ఇట్టి మీటింగ్ల అవశ్యకత, ఏజెండా అంశాలను, స్థానికంగా అందుబాటులో ఉండే పౌష్టికాహారాన్ని ప్రోత్సహించడమే "తెలంగాణ ఆహా రోత్సవం "" ముఖ్యఉద్దేశ్యం అని తెలియజేసి చక్కని సలహాలు, సూచనలు అంద జేశారు. పాఠశాల విద్యార్థుల కోసం తయారు చేయించిన టై, బెల్ట్, స్టూడెం ట్ ఐడెంటిటీ కార్డులు గౌరవ ఎంఈవో ,ఎపిపిసి ఛైర్ పర్సన్ నర్సమ్ములు విద్యార్థులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో హెడ్మస్టర్ వెంకటయ్య, ఉపాధ్యాయలు చక్రధర్, నాగరాజు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి ,భాస్కర్, శుభ, మనెమ్మ ,జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, ప్రదీప్,ప్రశాంతి, పద్మ ,పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రిజ్వాన, ఉపాధ్యాయులు జరీన బేగం,బజారన్న,, ఈశ్వరీబాయి,. లక్ష్మీ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గం

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐజ మండలంలోని పులికల్ పులికల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడారు.ప్రతి బస్తాకు 41.3 కేజీల వడ్లు తీసుకోవడం దుర్మార్గం. బస్తాల బరువు కాదని ప్రతి క్వింటంకు రెండు కేజీల వడ్లు అదనంగా తీసుకుంటున్నారు అని రైతులు ఆవేదనను తెలిపారు. గన్ని బ్యాగులను కాంగ్రెస్ కార్యాలయంలో ఉంచుకొని కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు. బైనపల్లి గ్రామ రైతులం మాకు 15వ తేదీన టోకెన్ ఇచ్చినారు ఇంతవరకు గన్ని బ్యాగులు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ... పులికల్ కొనుగోలు కేంద్రానికి సంబంధించి అధికారులు కాంగ్రెస్ పార్టీ కి కొమ్ముకాస్తూ రైతులకు ఇచ్చే గన్ని బ్యాగ్ లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉంచడం దుర్మార్గం. తక్షణమే గన్ని బ్యాగులను గ్రామపంచాయతీ ఆఫీస్ లో కానీ, రైతు వేదికలలో గాని డ్వాక్రా భవనాల్లో గాని ఉంచాలి. ఇక్కడ ఉన్న సెంటర్ ఇన్చార్జి గాని సీసీ గాని కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే టోకెన్లు ఇచ్చి బ్యాగులు ఇవ్వడం సమాజం కాదు. ఇక్కడ ఉన్న అధికారులు రైతులను బ్లాక్ మెయిల్ చేస్తూ మీరు ఎవరికైనా చెప్పుకోండి. మేము చేసేది ఇంతే మేము చెప్పినప్పుడే రావాలి భయభ్రాంతులకు గురి చేస్తా ఉన్నారు అని అన్నారు.కాంటా వేసే దగ్గర కూడా మోసం జరుగుతున్నది ప్రతి కింటమ్ కూడా రెండు కేజీల వడ్లు అదనంగా తీసుకుంటున్నారు అని రైతులు ఆవేదన చెందడం బాధాకరం.అదేవిధంగా అధికారుల ఆలస్యం వల్లన అనుకోకుండా వర్షాలు వస్తే ధాన్యం తడిసి నాశనం అయ్యే పరిస్థితి ఉంది దీనివల్ల రైతులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయి తక్షణమే తొందరగా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరి అదే విధంగా కూడా ఈ కొనుగోలు కేంద్రానికి ఇంతవరకు 500 రూపాయల బోనస్ క్వింటాం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కొనగలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ కొనుగోలు కేంద్రాలుగా మార్చడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే రైతులకు బోనస్ మరియు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామాంజనేయులు, బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు మత్తాలి, మాధవ్ మరియు రైతులు తిరుమలేష్, లక్ష్మన్న, భీమన్న, ఈరన్న, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నవ తెలంగాణ- గట్టు

మండల కేంద్రంలో చాగదోణ ఎంపీపీ ఎస్ జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో గణితం చాలా ప్రాముఖ్యమని ఎన్ని కష్టాలు ఉన్నప్పటికిని గణిత పితామహుడు శ్రీ రామానుజన్ తన పట్టుదలను వదలకుండా తాను చిన్నవయసులోనే గణిత శాస్త్రవేత్తలకు సైతం అంతు చిక్కని గణితాలను తనదైన శైలిలో పరిష్కారం చేసి భారతదేశానికి దిశా నిర్దేశం చూపించిన వ్యక్తి అన్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు నరసింహులు విద్యార్థుల ద్వారా 1729 అనే రామానుజన్ సంఖ్యను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు అయ్య స్వామి ,ఉపాధ్యాయ బృందం ఈ-విద్యాలోకా ఫౌండేషన్ ప్రకాష్ రఘూన్సీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: మండలం బిజ్వారం జిల్లా పరషత్ ఉన్నత పాఠశాల నందు 22 డిసెంబర్‌న గణిత శాస్త్రవేత్త 'శ్రీనివాస్ రామానుజన్' జయంతిని పురస్కరించుకుని "జాతీయ గణిత దినోత్సవ" వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో విద్యార్థులచే "గణిత ప్రతిజ్ఞ " చేయించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల గణిత ఉపాధ్యాయులు శ్రీ శ్రీనివాస్, కృష్ణయ్య,సతీష్ చంద్ర ఉపాధ్యాయులు విజయభాస్కర్,ప్రతాప్ రెడ్డి, శివప్రసాదు, ప్రసన్న కుమార్, వెంకటయ్య, గణేష్,జయ రాములు,రేణుక,వేణు, రవి, వనిత,మూర్తి పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. సందర్భంగా జరుపుకునే



జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన ,వక్రుత్వ పోటీలు నిర్వహించడమైనది. అదేవిధంగా గణితమేళాను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస రామానుజన్ మరియు ఆర్యభట్ట పటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించడమైనది. గణిత మేళాలో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణిత శాస్త్రజ్ఞులు జీవిత చరిత్ర చదివి వారు ఎలా ఇలాంటి పరిస్థితులలో కష్టపడి గణిత శాస్త్రవేత్తలుగా ఎదిగినారో, వారు ఏ అంశాల్లో కృషి చేశారో తెలుసుకోవాలి అని తెలిపారు. గణిత శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శుభ, భాస్కర్,జాకీర్ హుస్సేన్ లతోపాటు ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, సుజాత, మనెమ్మ,రమణమ్మ, నాగేశ్వరరావు,ప్రదీప్,లోకేశ్వరి,ప్రశాంతి,పద్మ, నాగరాజు, వరలక్ష్మి పాల్గొన్నారు.

మంచిని సౌకర్యం కోసం కాళీ బిందెలతో చాగదోణ గ్రామస్తుల నిరాసన

నవతెలంగాణ- గట్టు

గ్రామంలోని నీరు రాక నానా ఇబ్బందులు పడుతున్నారని కాళీ బిందెలతో చాగదోణ గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు శనివారం నిరసన తెలిపారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ అభివృద్ధి పక్కదారినీటికోసం చూడాలి ప్రతిసారి తెలంగాణ వస్తే బ్రతుకులు మరతాయన్నారు. విద్యార్థుల నిరుద్యోగ జీవితాలలో వెలుగులు నిండుతాయన్నారు. తీరా తెలంగాణ వచ్చాక పదవులు తెచ్చుకొని గత పది సంవత్సరాలలో అభివృద్ధినీ మసిపుసి మారేడు కాయ చేశారు పేరుకే ధనిక రాష్ట్రం తప్ప అభివృద్ధి గ్రామాలలో ఏ కోసానా కనపడదన్నారు. గట్టు మండలం చాగదోణ గ్రామంలో నీటి ఇబ్బందులు గత కొన్ని నెలలుగా ప్రజలు అనుభవిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలిపారు. ఇందుకేనా తెలంగాణ తెచ్చుకుంది చాటలో



తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్టు ఒకరిద్దరికీ ప్రభుత్వ పథకాలు ఇచ్చి గ్రామానీ అభివృద్ధి చేసినట్టు గొప్పలు చెప్పుకునే నాయకులు ప్రజలు పడే అవస్థలు కనపడటం లేదని ప్రజలు వారన్నారు. వెంటనే గ్రామాలలో నీటి కొరతా తీర్చాలని వారన్నారు. పంచాయతి కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలోని వీర శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నీళ్ళ బావి నీ అక్రమించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - గట్టు

మండలం, చాగదోన గ్రామంలో తరతరాల నుండి దళితులంతా త్రాగే మంచి నీళ్ళ బావిని అదే గ్రామానికి చెందిన బోయ సుంకన్న తండ్రి కుంటి రామన్న, బోయ రాముడు తండ్రి కుంటి రామన్న వీరు ఇద్దరు



అన్నదమ్ములు కలసి బానిని అక్రమించు కొన్నారు. ఇది మా బావి కదా అని వారు వెళితే దళితులను భయ పెట్టిస్తూ, కులం పేరుతో దూశిస్తూ బావి దగ్గరకి రాకుండా దాడి చేస్తున్నారు, రాళ్ళతో విసిరి ఇబ్బందులకు గురి చేస్తున్నాడు దళితులు తరతారాలుగా తాగే మంచినీరు ఆక్రమించుకోని ఇబ్బందులకు గురిచేస్తున్నాడు కావున పై తెలిపి న వ్యక్తుల పై చర్యలు తసుకోని మా బావిని మాకు ఇప్పించగలరని గట్టు డూప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందచేశారు.520 సర్వే నెంబర్ గల భూమి మెత్తం 7 ఎకరాల పై చిలుకు ఉంది అందుల పై తెలిపిన వ్యక్తులను 4 ఎకరాల రికార్డ్ ప్రకారం ఉన్నది మీగత 3 ఎకరాల భూమి తో పాటు అందులో ఉన్న మా మంచినిళ్ళ బావిని ఆక్రమించుకున్నారు 2018 లో ఆక్రమంగా ఆన్లైన్ చేసుకున్నారు వెంటనే చట్ట పరమైన చర్య తీసుకోని మా భవిని మాకు మంచినీరు తాగేలా వాడికునేలా మాకు న్యాయం చేయగలరని కోరారు. కార్యక్రమంలో చాగదానా మాజీ సర్పంచ్ శంకరన్న, దేవన్న సునంద్ మాజీ ఎంపిటిసి, సామెల్, ఫ్రాన్సిస్, ప్రకాష్త తదితరులు పాల్గొన్నారు